పెద్ద చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి



మేడ్చల్‌: మేడ్చల్ పట్టణంలోని పెద్ద చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ కౌన్సిలర్ మణికంఠగౌడ్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు, చెరువు కట్ట అభివృద్ధికి రూ.4 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయాలని విన్నవించానన్నారు. కార్యక్రమంలో నాయకుడు మోనార్క్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌కు ఎమ్మార్పీఎస్ రథయాత్ర



మేడ్చల్‌: ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ నిర్వహించనున్న 'లక్ష డప్పులు–వేయిగొంతుకల' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేపట్టిన రథయాత్ర ఆదివారం మేడ్చల్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా వీధుల్లో రథయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు డప్పులతో పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎన్వై అశోక్, రాంచందర్‌మాదిగ, పరశురాం, అశోక్, స్వామి, భానుచందర్, యాదయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

బ్రాడ్‌వే కాలనీ నూతన కార్యవర్గం



మేడ్చల్‌: పట్టణంలోని బ్రాడ్‌వే కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శాంతన్ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా శ్రీరాములు గౌడ్, ఉపాధ్యక్షుడిగా కమలేశ్‌సింగ్, కోశాధికారిగా శ్రీనివాస్‌రాజును ఎన్నుకున్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్ దోహదం



కీసర: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎస్.ఆర్.డిజి స్కూల్‌లో నిర్వహించిన అకాడమిక్ సైన్స్‌ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. అనంతరం ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు పాఠశాల డి.జి.ఎం కాకనల రాధికరెడ్డి, ప్రిన్సిపాల్ గొట్టాజి పద్మజశంకర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోర మౌనిక నరహరిరెడ్డి, శ్రీహరిగౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పోచారం: అన్నోజిగూడ, నారపల్లి, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో దాదాపు రూ. 1.65 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సుర్వి సుధాలక్ష్మి, చింతల రాజశేఖర్, రవీందర్, నాయకులు ఆకిటి బాల్‌రెడ్డి, నర్రి కాశయ్య, కేఎం రెడ్డి, గొంగ్ల బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంటినెంటల్ రిసార్ట్‌పై కేసు

ఘట్‌కేసర్: కాంటినెంటల్ రిసార్ట్‌పై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని కాంటినెంటల్ రిసార్ట్‌లో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు డీజే సౌండ్‌తో హల్దీ వేడుకలు నిర్వహించారు. దీంతో స్థానికులు పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమతి లేకుండా ఈవెంట్ నిర్వహించిన నిర్వాహకుడు, రిసార్ట్ మేనేజర్‌పై కేసు నమోదు చేసి డీజేను స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందాం

- జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- శివారుల్లో పారిశ్రామిక రంగానికి పెద్దపీట
- సంక్షేమం, విద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం



● గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్

కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ గౌతమ్, అధికారులు

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రారంభించిందని పేర్కొన్నారు.

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా జిల్లాలో 1075 మంది భూమిలేని కూలీలకు ఏడాదికి రూ.12 వేలను రెండు విడతల్లో అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద స్థలం ఉన్న 8,193 మందికి, స్థలం లేని 73,039 మందికి ప్రాధాన్యత క్రమంలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఈ ఆర్థిక సంవత్సరంలో 1,424 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.170.90 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా క్రోంటర్ ప్రైజెస్ ఏర్పాటుకు 1586 మంది మహిళలకు రూ 3.71 కోట్ల రుణాలు మంజూరు చేశామని, అలాగే జవహర్‌నగర్‌లో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో త్వరలోనే జిల్లా సమైక్య భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
- గ్యాస్ పథకం రూ.500 కింద జిల్లాలో 75,071 మంది లబ్ధిదారులు ఉండగా ఇప్పటివరకు 2,06,588 సిలిండర్లు పంపిణీ చేసి వారి ఖాతాల్లో రూ. 6.57 కోట్లు జమ చేశామన్నారు.

'రాజీవ్ ఆరోగ్యశ్రీ'తో ఉచిత వైద్య సేవలు

జిల్లాలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 14,112 మంది రోగులకు సుమారు రూ. 38.51 కోట్ల విలువైన వైద్యసేవలు అందించినట్లు పేర్కొన్నారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద వందలాది మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు రూ.383 కోట్లు ఆదా అయినట్లు తెలిపారు.

పారిశ్రామిక రంగానికి పెద్ద పీట..

జిల్లాలో రూ.15,805 కోట్ల పెట్టుబడులతో 12,774 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలను ఏర్పాటు చేసి 2,33,88 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. 'టి–ఐడియా పథకం కింద 4,018 మంది పారిశ్రామికవేత్తలకు రూ. 469.13కోట్ల రాయితీ, 'టీ ప్రైడ్ పథకం' కింద 3,036 మంది పారిశ్రామికవేత్తలకు రూ.173.40 కోట్ల రాయితీలు మంజూరు చేశామన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సూక్ష్మ పరిశ్రమలు స్థాపనకు బ్యాంకు రుణంతో కూడిన సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 283 యూనిట్లకు గాను ఇప్పటివరకు 373 యూనిట్లు స్థాపనకు బ్యాంకు లోన్ మంజూరు చేశామన్నారు. టీజీ–ఐపాస్ కింద జిల్లాలో ఇప్పటి వరకు 6, 909 ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుంచి 14,234 అనుమతులు ఇప్పించామన్నారు.

విద్యారంగంపై ప్రత్యేక దృష్టి..

జిల్లాలో 505 ప్రభుత్వ పాఠశాలల్లో 88,791 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఇందులో 286 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో రూ.12 కోట్లతో వ్యయంతో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, మరమ్మతులు చేపట్టి ఆధునీకరించినట్లు తెలిపారు. పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు 40 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు.

చురుగ్గా అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్‌లో 1200 పడకలలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే ఈసీఐఎల్‌లో కొత్తగా కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీతో సహా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

–సంక్షేమం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత..

జిల్లాలో సంక్షేమం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అతి పురాతనమైన కీసరగిరి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రాంమోహన్‌రావు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

సాక్షి,సిటీబ్యూరో: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఆదివారం కలెక్టరేట్ మైదానంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల అనంతరం విద్యార్థులను జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజేందర్‌రెడ్డి, డీఆర్‌పి హరిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అభినందించి మెమోంటోలను అందజేశారు.



ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధుల నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ చూపిన 135 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదివారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రధానంగా ఐ విజయకుమారి (విద్యాశాఖ), వినోద్‌కుమార్ (ఎస్సీ అభివృద్ధి శాఖ), శేఖర్ (సీపీఓ), సాంబశివరావు (డీఆర్‌డీఏ), కిశోర్ (డీపీఆర్‌ఓ –ఫొటో గ్రాఫర్) తదితరులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.







ప్రజాపాలనలో అర్హులకే సంక్షేమ ఫలాలు



ఘనాపూర్‌లో మంజూరు పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ సలహాదారు కేశవరావు, కలెక్టర్ గౌతమ్

ఘట్‌కేసర్: ప్రజాపాలనలో అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ సలహాదారు కేశవరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘనాపూర్‌లో ఫ్లాగ్ స్కీమ్స్ ప్రత్యేకాధికారి శశాంక్, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్యతో కలిసి లబ్ధిదారులకు ఆదివారం ప్రొసిడింగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకాలు రానీవారు రాలేదని ఆందోళన చెందవద్దని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. 117 మందికి రైతు భరోసా, 17 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 17 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 176 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుగుణాబాయి. డీఆర్డీఓ సాంబశివరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రశాంత్, హౌసింగ్ ఈఈ రమణామూర్తి, తహసీల్దార్ రజని, ఎంపీడీఓ గీతారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, జంగయ్యయాదవ్, ఏసీపీ చక్రపాణి పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

శామీర్‌పేట్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జవహర్‌నగర్ మేయర్ శాంతికోటేశ్‌గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుయాదవ్ అన్నారు. శామీర్‌పేట మండలం, పొన్నాల్ అలాగే మూడుచింతలపల్లి మండలం, కేశవరం గ్రామాల్లో మంజూరు పత్రాలను ఆదివారం అందజేశారు. తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, ఎంపీడీఓ మమతా బాయి, మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపీడీఓ వత్సలదేవి, నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, ఏఠ రమేశ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వైఎస్‌గౌడ్, జవహర్‌నగర్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సోమారం గ్రామంలో..

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో జెడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు 27 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 60 రేషన్ కార్డులు, 138 రైతు భరోసా, ఏడుగురికి ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలు అందజేశారు.ఎంపీడీఓ వసంతలక్ష్మి, తహసీల్దార్ శైలజ, వ్యవసాయశాఖ ఏడీ వెంకట్రామిరెడ్డి, మండల వ్యసాయాధికారి అర్చన, ఏఈవో సుమిత, తేజస్విని, మాజీ సర్పంచులు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ భోగారంలో..

కీసర: నాగారం మున్సిపాలిటీ భోగారంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుకీర్తన, ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌కుమార్, నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ గ్యామనాయక్, వ్యవసాయాధికారి మాధవీలత, మేడ్చల్ మార్కెట్ కమిటీ సభ్యులు ఈగ శ్వేత, వేణుగోపాల్, పీఏసీఎస్ కమిటీ సభ్యులు మల్లేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ యూనిటీ'

పోచారం: ఇన్ఫోసిస్ పోచారం క్యాంపస్ సమీపంలోని ఏఎస్‌బీఎల్ స్ప్రింగ్స్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 5కే, 10కే రన్‌ను నిర్వహించగా ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఎస్‌బీఎల్ స్ప్రింగ్స్ నుంచి ప్రారంభమైన రన్ సంస్కృతి టౌన్‌షిప్ మీదుగా స్ప్రింగ్స్ వద్దే ముగిసింది. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మెడల్స్ అందజేశారు.



మువ్వన్నెల రెపరెపలు

- జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాల ఆవిష్కరణ
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కాలనీలు, బస్తీలు, సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పలుచోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

–మేడ్చల్, జోన్ బృందం



మేడ్చల్ ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ సీఈఓ, అధికారులు



గుండ్లపోచంపల్లిలో బహుమతులతో విద్యార్థులు



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద..



రాంపల్లి జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వద్ద ..



పోచారం మున్సిపల్ ఆవరణలో ..



శామీర్‌పేట్ ఎంసీ తహసీల్ కార్యాలయం వద్ద..



నారపల్లిలోని వీకర్ సెక్షన్ కాలనీలో జాతీయ జెండాకు వందన చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి తదితరులు



శ్రీకృష్ణపురికాలనీలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ..



నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి , చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో..



ఘట్‌కేసర్ బస్తీ దవాఖానాలో చైర్‌పర్సన్ పావనీజంగయ్య..



ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో..



గుండ్లపోచంపల్లిలో బీజేపీ నాయకులు..